క్లుప్తంగా

వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవాలు



స్వామివారి సేవల్లో పాల్గొన్న భక్తులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కొత్తపేట శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి, జానకి, రామాంజనేయ, గౌరీ శంకర, సాయి మందిరం తొమ్మిదవ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళ భక్త బృందం వారిచే ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 16న భారీ అన్న సమారాధన ఉంటుందని, భక్తులంతా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు కోరారు.

బస్ షెల్టర్ ఎదుట ఆటోల తొలగింపు



ఆశ్రం వద్ద బస్‌షెల్టర్

దెందులూరు: ఏలూరు ఆశ్రం బస్సు షెల్టర్ వద్ద ఆటోల నిలుపుదలను అధికారులు అడ్డుకున్నారు. ఇక్కడ ఆటోల కారణంగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై సాక్షి ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. షెల్టర్ కనపడకుండా ఎదురుగా ఆటోలు పెడితే చర్యలు తప్పవని అధికారులు ఆటో యూనియన్‌ను హెచ్చరించారు. దీంతో ఆటోలు వేరే ప్రాంతంలో నిలుపుదల చేస్తున్నారు. ప్రయాణికులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకానికితో భక్తుడు సోమవారం రూ.1,01,116 విరాళంగా అందజేశారు. విజయవాడలోని భవానీపురానికి చెందిన ఇమ్మడిశెట్టి పూర్ణచంద్రరావు ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

పోలవరం రూరల్: మండలంలోని ఎల్ఎన్‌డీపేటలో కోండ్రుకోట పునరావాస కేంద్రంలో శ్రీరామచంద్ర మూర్తి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం పూజలు, హోమం చేశారు. అన్నసమారాధన నిర్వహించారు. దాతల సహకారంతో పునరావాస కేంద్రంలో రామాలయ నిర్మాణం చేపట్టినట్లు ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్ తెలిపారు.

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ అంబేడ్కర్

ఏలూరు టౌన్: అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛా సమానత్వానికి విశేష కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని వైఎస్సార్ సీపీ ఏలూరు సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) అన్నారు. అంబేడ్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం పార్టీ స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జేపీ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేశారని గుర్తుచేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఆయన అనేక పథకాలను అమలు చేశారని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్ బాబు, తేరా ఆనంద్ కుమార్, ఇనపనూరు జగదీష్, నెరుసు చిరంజీవి, పల్లి శ్రీనివాసరావు, ఎస్‌కే షమీం, స్టాలిన్ బాబు, సముద్రాల దుర్గారావు చిన్ని, గడ్డం సుధీర్ బాబు, జెడ్పీటీసీలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, మండలి సరస్వతి, నాయకులు జనార్దన్, బత్తిని మస్తాన్‌రావు, మున్నాల జాన్ గుర్నాథ్, జీఎంఆర్, జిజ్జువరపు విజయనిర్మల, కిలాడి దుర్గారావు, దేవరకొండ నాగేశ్వరావు, మద్దాల ఫణి, పిట్టా ధనుంజయ్, కొండపల్లి పరమేశ్వరరావు, సాతునూరి జోసఫ్, ప్రత్తిపాటి తంబి, మేతర్ సురేష్, పచ్చిపులుసు సజన్, బక్కిలి నాగేశ్వరరావు, కోవాడ దుర్గారావు, లక్కభత్తుల ఏసుపాదం, బత్తుల ప్రభాకర్, కొల్లిపర భగవాన్, భాస్కర్ల శంకర్ బాచి, తంగెళ్ల రాము, షేక్ బాజీ, మట్ట రాజు, దాలి వెంకటేష్, బసవ, వీరవల్లి లక్ష్మీ కుమార్ తదితరులు ఉన్నారు.

మహాదార్శనికుడు

ఏలూరు (టూటౌన్): డాక్టర్ అంబేడ్కర్ మహాదార్శనికుడని వక్తుల కొనియాడారు. నరసింహారావుపేటలోని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● నవసమాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏలూరు జూనియర్ కళాశాల, పాత బస్టాండ్, వంగాయగూడెంలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఏలూరు మున్సిపల్ పాత కార్యాలయాన్ని హెరిటేజ్ బిల్డింగ్‌గా గుర్తించాలని, ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అంబేడ్కర్ పేరు పెట్టాలని ఇన్‌చార్జి కలెక్టర్ పి.ధాత్రి రెడ్డికి వినతి పత్రం అందజేశారు.



ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేకు కట్ చేస్తున్న జేపీ, నేతలు



ఏలూరు (టూటౌన్): వంగాయగూడెం సెంటర్‌లోని అంబేడ్కర్‌కు నివాళి

● వంగాయగూడెంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఇనపనూరి జగదీష్, ఘంటా రాజేశ్వరరావుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథుగా పార్టీఏలూరు ఇన్‌చార్జి జేపీ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● దొండపాడు పరివర్తన్ పాఠశాల, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. డీసీఈబీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.సర్వేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు స్వీట్స్, పండ్లు పంచారు.

● మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ జిల్లా అధ్యక్షుడు కందుల రమేష్, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి మురళి పాల్గొని మాట్లాడారు.

● బీసీ హక్కుల సాధన పోరాట వేదిక జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కేవీపీఎస్ నాయకులు ఎం ఇస్సాక్ పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడుతూ నేటి యువత అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

● ఎస్సీ, ఎస్టీ, బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు ఎం అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సంస్థ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేతర అజయ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

● దళిత సేన ఆధ్వర్యంలో గజ్జలవారి చెరువు వద్ద అంబేడ్కర్ జయంతి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. మాజీ కార్పొరేటర్ జిజ్జువరపు ప్రతాప్ కుమార్, దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జె.రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● గ్రేట్ ఫుల్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఏఎస్ఆర్ స్టేడియం రోడ్డులోని మదర్ అన్న విట్టిల్లో హోమ్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విక్రమ్ కిషోర్ పాల్గొని మాట్లాడారు.

● ప్రధాని మోదీ హయాంలో వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయని, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు హిందుత్వ పోకడలు మితిమీరాయని, వీటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ ఏలూరు జిల్లా ఇన్‌చార్జి అక్కినేని వనజ పిలుపునిచ్చారు. ఏలూరు స్ఫూర్తి భవనం వద్ద పార్టీ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి వనజ, నాయకులు మన్నవ కృష్ణ చైతన్య, బండి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంబేడ్కర్ అందరివాడు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ అందరివాడని వక్తలు పేర్కొన్నారు. స్థానిక విద్యుత్ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈపీడీసీఎల్ ఏలూరు సర్కిల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు, ఈఈ కేఎం అంబేడ్కర్ మాట్లాడారు. ఈఈలు, నాయకులు పాల్గొన్నారు.

● జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి ఎం శేఖర్ బాబు పులమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

● వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం సుధీర్ మాట్లాడారు. అంబేడ్కర్ స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలన్నారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

● కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ జి.గిరిబాబు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

● ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● ఏలూరులోని గిరిజన లంబాడా భవన్ వద్ద రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుగ్గిలోతు కృష్ణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో..

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ దేశానికి ఎనలేని సేవలందించారని గుర్తుచేశారు. జెడ్పీటీసీ సభ్యులు మండల సరస్వతి కొండల రావు, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరు రూరల్‌లో..

దెందులూరు: అంబేడ్కర్ ఆశయాలను అమలు చేయడమే ఆయన మనమిచ్చే ఘన నివాళి అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఏపీ ఫారెస్ట్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ పల్లెం ప్రసాద్, వడ్డీలు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్ అన్నారు. ఏలూరు రూరల్ మండలం పైడి చింతపాడు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ ముంగర తిమోతి, పల్లెం ప్రసాద్, ముంగర సంజీవ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ కరెన్సీపై అంబేడ్కర్ చిత్రాన్ని ముద్రించాలని డిమాండ్ చేశారు.

● ఏలూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీలత ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, జెడ్పీటీసీ మండల సరస్వతి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మండలి కొండలరావు, ఎంపీపీ శ్రీనివాసరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఏలూరు (ఆర్ఆర్‌పేట): అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గెడ్డం సుధీర్



ఏలూరు(మెట్రో): అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ ప్రసాద్



దెందులూరు: పైడిచింతపాడులో నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



ఏలూరు (టూటౌన్): ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం కార్యాలయంలో..



ఏలూరు (టూటౌన్): ఏఎస్ఆర్ స్టేడియంకు సమీపంలో..



ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యుత్ భవన్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	06-08
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	60
వంకాయలు (కాంతులు)	24	బీక్లచిక్కుడు	70
వంకాయలు (తెలుపు)	24	చామదుంపలు	54
బెండకాయలు	28	ములక్కాడలు	08, 10
పచ్చిమిర్చి	38	కంద	76
కాకర కాయలు	30-34	బీట్‌రూట్	30
బీరకాయలు	34	కీరా దోస	30
బీరకాయలు (పందిరి)	40	ఫ్రెంచ్‌బీన్స్	80
క్యాబేజీ	16	అల్లం	60
క్యారెట్	30	కొత్తిమీర (కట్ట)	20
దొండకాయలు	20	పాలకూర	12
బంగాళదుంపలు	30	తోటకూర	10
ఉల్లిపాయలు	26	చుక్కకూర	12
గోరుచిక్కుడు	34	గోంగూర	07-10
దోసకాయలు	24	పుదీనా	05
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20-25	చిలకదదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	36
ఏలూరు - జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	29
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	39
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	16
ఏలూరు - తిరుపతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	30
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	13
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	23
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	28
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	37
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	31
ఏలూరు - తిరుపతి	16.00	4830	32

దళితులపై వివక్ష తగదు

కొయ్యలగూడెం: రోజువారీ ప్రభుత్వ వేతనంతో పని చేస్తున్న దళితులైన చిరుద్యోగులపై వివక్ష తగదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు పేర్కొన్నారు. సోమవారం పొంగుటూరు గ్రామంలో సర్పంచ్ పసుపులేటి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. పొంగుటూరు గ్రామానికి చెందిన ముగ్గురు దళిత ఉద్యోగులను తొలగించి తమకు అనుకూలమైన వారికి ఉద్యోగాలు ఇప్పించాలని చూస్తున్న కూటమి నేతల తీరును నాయకులు తప్పుబట్టారు. ఎంపీటీసీ నేలపోలు దుర్గారావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నియోజవర్గ కన్వీనర్ ఏలేటి చంద్రం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూలపల్లి కాంతారావు, నాయకులు కంభంపాటి బుజ్జిబాబు, నారా రామకృష్ణ, గేలం శ్రీను, చిడిపి రవి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి

కుక్కునూరు: రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. సోమవారం వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక చర్చి హాస్టల్‌లో వై.నాగేంద్రరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రవి మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలో భాగమే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు అన్నారు. అనంతరం ముస్లింలు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్, సర్పంచ్ రావు మీనా, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా అగ్ని మాపక కేంద్రంలో జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి సీహెచ్ రత్నబాబు ఆధ్యర్యంలో అగ్ని మాపక వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. స్మారక దినం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అగ్నిమాపక వారోత్సవాలు, అగ్నిమాపక నిరోధక చర్యలపై ముద్రించిన కరపత్రం, వాల్ పోస్టర్ల రత్నబాబు విడుదల చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఏలూరు కేంద్ర అగ్నిమాపక అధికారి వి.రామకృష్ణ, ఏలూరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అగ్నిమాపక కేంద్రంలో ప్రదర్శించిన స్టాల్స్ ను సందర్శించి వాటి ఉపయోగాలను వివరించారు.



అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారి రత్నబాబు

ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

భీమడోలు: భీమడోలు పంచాయతీ పరిధిలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకపు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని డ్రెయినేజీ పూడిక తీత పనులు చేపట్టారు. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పదవీ విరమణ కావడంతో ఉపాధి హామీ పనులు ముందుకు సాగక ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు పనులు కల్పించాలని మండల వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్ పలు సార్లు అధికారులకు విన్నవించారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు ముందుగానే పూర్తి అయ్యాయని అధికారులు చెబుతున్నారు. అయితే అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులు చేపట్టారు. దీంతో గ్రామంలోని 500 మంది పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓగిరాల సురేష్, కొండా శ్రీను, దుర్గా పల్లవి, మద్దాల వెంకట రత్నం, మేట్ ఎం.దాసు తదితరులు పాల్గొన్నారు.

వాసుబాబుకు జయప్రకాష్ అభినందనలు



వాసుబాబును కలిసిన కన్వీనర్ జయప్రకాష్

ఉంగుటూరు: ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును రాష్ట్ర పార్టీ సలహా కమిటీ సభ్యుడుగా పదవి రావడం పట్ల ఏలూరు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మామిడిపల్లి జయప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. వాసుబాబును కలిసి అభినందించారు. సోమవారం ఉంగుటూరు మండలం కైకరం పర్యటనలో ఉన్న వాసుబాబును జయప్రకాష్ కలిసి శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఆయనతోపాటు పలువురు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాలకు రక్షణ కరువు

దెందులూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు రక్షణ కరువైందని ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామం సర్పంచ్, వైఎస్సార్ సీపీ నేత నవ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జాలిపూడిలో ఆమె మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణ, స్వేచ్ఛ, సామాజిక సమానత్వం, అభివృద్ధికి అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తుచేశారు. అంబేడ్కర్ విగ్రహాలను అగౌరవపరిచే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు త్వరలోనే రాష్ట్ర సర్పంచులు చాంబర్ తరపున గవర్నర్, ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులకు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అంబేడ్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాలదేనని సర్పంచ్ నవ్య అన్నారు.

కోదండ రామాలయంలో కోలాటం

దెందులూరు: ఉప్పుగూడెం కోదండ రామాలయంలో భక్తులు కోలాటం ప్రదర్శన చేశారు. కోదండ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారామ లక్ష్మణుల విగ్రహాల ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో జరిగింది. కోలాటం భజన ఆకట్టుకుంది.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

భీమడోలు: గుండుగొలనులోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిని విశేషంగా ముస్తాబు చేశారు. పూజారి లంకా శివకుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నివాళులు, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఏలూరు
90102 23729
70133 28923
Office mail : tpgadvt@gmail.com